# స్వయంవరం

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊళ్ళో ఒక రాజు. అతనా ఊరికి రాజు కాదు. ఆ ఊళ్ళో వుండే శతకోటి మనుషుల్లో ఒకడన్న మాట.

అతని పేరు ఎమ్మెమ్ రాజు. భారతదేశంలో పెళ్ళీడు వచ్చిన మగాడు కనుక మగ మహారాజు.

రాజు పాలిటిక్స్‌లో బి. ఎ. డిగ్రీ తీసుకున్నాడు. ఎక్కడా ఉద్యోగం దొరకనందున నిరుద్యోగంలో చేరి అతని తాతలు మిగిల్చిన నేతులు తాగుతూ హాయిగా కాలం గడిపేస్తున్నాడు. ఈలోగా ఎవరో "సులభంగా అమెరికా వెళ్ళేపథకం" చెబితే సంతోష పడి సరదాగాఒక సాఫ్ట్‌వేర్ కోర్సులో చేరాడు. "ఆరు వారాల్లో ఆరోకిల్ విద్యాలయం" వారు ఆరువారాల్లో అతనికి ఆరోకిల్ విద్వాన్ అనే డిగ్రీ ఇచ్చి దేశవిదేశాల మీదికి వదిలారు.

హైద్రాబాదులోని భజగోవిందం సాఫ్టవేర్ కంపెనీ అతనికి అమెరికాలో బెంచీ మీద ఉద్యోగం ఇచ్చి హెచ్‌వన్ వీసా కూడా తెప్పించింది. ఎందరో సాఫ్టవేర్ డిగ్రీల మహానుభావులున్న కచేరీకి అతని విద్వత్తు ఇంకా చాలదనీ, అయినా సరే పక్క వాయిద్యానికి సరిపడే ఉద్యోగం ఇప్పిస్తున్నామనీ, అమెరికాకి పది రోజుల్లోనే రావాలనీ భజగోవిందం వాళ్ళు కాకితో కబురంపించారు.

అప్పుడే మొదలయిందీ కథ.

"ఈ వెధవ అమెరికా వెళ్ళగానే అక్కడవున్న తెల్లమ్మాయిలంతా వీడి మీద పడి వళ్లో వేసుకుంటారేమొ. ఏ తెల్లమ్మాయయినా వీడిని మోసంచేసి పెళ్ళిచేసేసుకుంటే ఇంకేమైనా వుందా? మన కులం, మతం, జాతి సంకరమయిపోవూ.ఆ మూడు ముళ్ళూ కట్టించి ఏడడుగులూ నడిపించిన తర్వాతనే ఆ నాలుగు సముద్రాలూ దాటిద్దాం. ఏమంటారు?" అని అడిగింది రాజు వాళ్ళ అమ్మ నిర్మలమ్మ, అచ్చం తెలుగు సినిమాలోని నిర్మలమ్మలా.

ఆవిడ మేథమేటిక్స్ అర్థం కాని రాజు నాన్న కోట శ్రీనివాసరావు, ఒక్క క్షణం ఆలోచించి "అవునేవ్! నువ్వు చెప్పింది లక్షరాలా... కాదు కాదు... అక్షరాలా నిజం" అని

వెంటనే ఒప్పేసుకున్నాడు.

అప్పుడు ఆయన ఆత్మ పాత తెలుగు సినిమాలో ఎంటీవోడి ఆత్మలా ఎదురుగా అద్దంలో కనపడి "భలే చెప్పావు శ్రీనివాసరావ్. నువ్వు వెంటనే ఒప్పేసుకున్న కారణం అది కాదని నాకు తెలుసు. తెలుపు, నలుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ – ఏ రంగు అమ్మాయయితేనేం. నీకు కావలసింది కట్నం డబ్బులు.అసలే ఆ పాపిష్టి తెల్ల దేశాల్లో కట్నకానుకలు వుండవు. రాజు పుట్టగానే నీకు డబ్బుల్లేకుండా బాంకులో క్యుములేటివ్ డిపాజిట్ వేసినంత ఆనందమయింది. ఇప్పుడా డిపాజిట్టు ఘల్లు ఘల్లుమనే సమయం వచ్చింది. ఈ చక్కటి అవకాశం చేయిజారి పోవటం నీకిష్టం లేదు. అవునా?" అన్నది.

ఈనాడు మన పవిత్ర భారతదేశంలో తప్ప సభ్యప్రపంచంలో ఇంకే దేశంలోనూ పెళ్ళికోసం ఆడవాళ్ళు డబ్బులివ్వటమనే దురాచారంలేదు కదా. పెళ్ళి చేయకుండా రాజుని అమెరికాకి పంపించటమంటే తన సి.డి. కాగితానికి ఎవరో అగ్గిపుల్ల గీచి అంటించటమే ననిపించింది ఆయనకి. దానికి ఒకే ఒక పరిష్కారం. తన చిన్నారి మగ మహారాజుకి పెళ్ళి చేసేసి అమెరికాకి పంపిస్తే అందరికీ మంచిది. సర్వేజనా సుఖినోభవంతు. అనుకున్నాడు కానీ – పది రోజుల్లో మార్కెట్ అంతా సర్వే చేసి, కుంచెం లావుపాటి ధనలక్ష్మిని వెతకటం పెళ్ళి చేయటం సాధ్యమవుతుందా అని అనుమానం వచ్చిందాయనకి.

"సరైన ముహూర్తాలు లేకపోతే, ఏదో ప్రక్షాళనం చేసి అయిందనిపించుకోవచ్చు. కానీ మంచిపిల్ల దొరకొద్దూ?" అన్నది నిర్మలమ్మ.

రాజు మామయ్య రామలింగయ్య, అల్లు రామలింగయ్యలా నవ్వి "దానికి ఒక పద్ధతి వుంది బావా. మనకి సమయం చాల తక్కువ వుంది కనుక రెండు రోజుల్లో మనం ఒక స్వయంవరం పెట్టేస్తే పోలా. ఆ స్వయంవరానికి పదిమంది కనక మహాలక్ష్ములని పిలుద్దాం. మనవాడు నచ్చిన అమ్మాయిని ఎంచుకుంటాడు. నువ్వు ఆ కట్నం డబ్బులేవో పంచుకుంటావు. ఆ అమ్మాయి మన ఇంటి మహాలక్ష్మి అయిపోతుంది" అని ఒక బహు గొప్ప సలహా ఇచ్చాడు.

"ఏం బుర్రరా నీది బామ్మర్దీ. అలాగే ఒక లిస్ట్ ప్రిపేర్ చేస్తానుండు...."

"నీకెందుకు బావా నుదుటి మీద ఆ చెమట బిందువులు. అన్నీ నేనుచూసుకుంటాను. నన్ను మాత్రం కాస్త కనిపెట్టి వుండు చాలు" అన్నాడు ఏ పనీలేని రామలింగయ్య ఎదురుగా గోడమీద నుంచున్న తలమాసిన పిల్లిని చూస్తూ.

"మరి ఎవరెవరు ఎంత తూగుతారో మనకెలా తెలుస్తుంది. మనవాడు అంత ఎక్కువ తూగని సన్నపాటి పిల్లను వరించేస్తే?" అడిగాడు శ్రీనివాసరావు అనుమానంగా.

"ఏమీ చేయడు. వాడు నీ కొడుకు బావా. కనీసం పదిలక్షలు తూగే లావుపాటి వాళ్ళనే స్వయంవరానికి పిలుద్దాం. ఎవరయినా ఇంకా ఎక్కువ పలికేవాళ్ళుంటే వాళ్ళని బాల్కనీలో కూర్చోపెడదాం" అన్నాడు రామలింగయ్య మాయాబజార్ సినిమాలో సి.ఎస్. ఆర్. లాగా.

"స్వర్గానికి రోజా స్పేస్ షటిల్‌లో వెళ్ళే ఈ రోజుల్లో స్వయంవరా లేమిటి అన్నయ్యా. మరీ బాలకాండ రోజుల్లో వున్నావ నువ్వు. ఇలాటి వాటికి ఎవరయినా ఒప్పుకుంటారా?" అన్నది నిర్మలమ్మ ఋషేంద్రమణిలా కొంచెం బిడియ పడుతూ.

"అమ్మాయ్ పాతకాలంలో వుంది నేను కాదు నువ్వు. దానికీ ఒక స్టార్‌వార్స్ ప్లాన్ ఆలోచించి పెట్టాను. స్వయంవరం అని ఎవరికీ చెప్పం. మనవాడికి అమెరికా వెళ్ళే అవకాశం వచ్చింది కనుక, సంతోషంగా జిన్నా టవర్ ఇంటర్నేషనల్‌లో పార్టీ చేసుకుందాం. ఆ పార్టీకి మనకి అవసరమైన ఆత్మీయుల్ని మాత్రమే పిలుద్దాం. కాకపోతే ఆ ఆడపిల్లల తండ్రులకు మాత్రం వేరువేరుగా ఒక చిన్న మాట పడేద్దాం. మనవాడితో అసలు సంగతి చెప్పేద్దాం. వాడు ఎవరి మెడలో దండ వేస్తే... "

"ఏమిటీ మెడలో దండా చెవిలో పువ్వా?" అంటున్న నిర్మలమ్మ మాటలకు అడ్డం వస్తూ అన్నాడు శ్రీనివాసరావు.

"ఒరే బామ్మర్దీ. నీ ప్లాను అమోఘంగా వుందిరా. మన దేశంలో పంచవర్ష ప్రణాళికలు మొదట్నించీ చేత వేయించి వుంటే మనం అమెరికాను మించిపోయుండేవాళ్ళం. అమెరికన్లంతా ఇండియాలో ఉద్యోగాలు చేయటానికి హెచ్‌వన్ వీసాల కోసం క్యూలో నిలబడి వుండేవాళ్ళు. నువ్వు చెప్పింది చాల బాగుంది. ఈ స్వయంవరమంతా ఇహ నీ చేతుల్లో పెడుతున్నాను చక్కగా కథ నడిపించి, అస్మదీయులకీ తస్మదీయులకీ అందరికీ సుఖాంతమయేటట్టు చూడు" అన్నాడు శ్రీనివాసరావు.

"యు ఆర్ ఇన్ గుడ్‌హాండ్స్ బావా. ఇప్పుడే ప్లానింగ్ సెషన్ మొదలు పెడతానుండు" అని రామలింగయ్య ఒక కాగితం కలం తీసుకుని, పేర్లు రాయటం మొదలు పెట్టాడు.

ఈలోగా రాజు, కొత్త తెలుగు సినిమాలో షివాస్ రీగల్ గారు రాసినబూతు పాటని పాటలా పాడితే సంసారం చేసుకునే ఇళ్ళల్లో బాగుండదు కనుక, ఈల పాటలా పాడుతూ వచ్చాడు.

"పిచ్చి సన్నాసికి సంగీతజ్ఞానం కూడా బాగా వుంది" అని ఒకసారి అనుకుని "ఒరే రాజా. నీతో ఒకమాట చెప్పాలి కుదురుగా కూర్చో" అన్నది నిర్మలమ్మ.

"ఏమిటే. ఎప్పుడూ నీ దగ్గర కూర్చుని అమ్మలక్కల కబుర్లు వినమంటావ్.

U437



అసలే అమెరికా వెళ్ళే హడావిడిలో నేనుంటే" అన్నాడు రాజు కుదురుగా నుంచుని.

"ఒరేయ్. ఇది నీ భవిష్యత్తుకి సంబంధించిన విషయం. జాగర్తగా విను" అన్నాడు రామలింగయ్య.

"నువ్వేమో పదిరోజుల్లో అమెరికా వెళ్ళిపోతున్నావు. అక్కడ నీకేమీ ఇబ్బంది వుండకుండా వుండాలనీ, నువ్వు పెళ్ళి చేసుకుని వెడితే బాగుంటుందనీ మీ అమ్మ అభిప్రాయపడుతున్నది" అని తన అభిప్రాయం చెప్పాడు కోట శ్రీనివాసరావు.

"పెళ్ళికీ, అమెరికాలో సుఖంగా వుండటానికీ సంబంధం ఏమిటే అమ్మా" అన్నాడు రాజు అప్రయత్నంగా.

"అదేరా భడవా నా భయం. ఆ మూడు ముళ్ళూ వేసేసి, ఏడడుగులూ నడిచేస్తే, నాలుగు సముద్రాలు కాదు, నల్లభై సముద్రాలు దాటినా ఫరవాలేదు" అన్నది నిర్మలమ్మ.

"ఏమిటో! నీ చాకలి పద్దుల లెఖ్కలు నాకు అర్ధం కావు. నేను పదిరోజుల్లో వెళ్ళిపోవాలి. పిల్లని ఎప్పుడు చూస్తాను పెళ్ళెప్పుడు చేసుకుంటాను. అసలు ముందు నాకు పిల్ల నచ్చాలి కదా. గ్రీన్ కార్డు రాగానే ఇండియాకి వచ్చి పెళ్ళిచేసుకుంటాలే"

"అప్పటికి ముసలివాడి వయిపోతావు. నా మాట విని పెళ్ళి చేసుకుని వెళ్ళు. నీ అమెరికా ప్రయాణం చక్కగా జరగాలని ఎల్లుండి జిన్నాటవర్ ఇంటర్నేషనల్లో ఒక పార్టీ ఇస్తున్నాం. ఆ పార్టీకి మనకి కావలసిన వాళ్ళందర్నీ పిలుస్తున్నాడు మామయ్య. వాళ్ళల్లో నీకు ఎవరు నచ్చితే వాళ్ళని ఎన్నుకో. పెద్దవాళ్ళతో మాటా మంతీ నేను చూసుకుంటాను. ఒక వారం రోజుల్లో పెళ్ళి జరిపించేద్దాం. నువ్వు ముందు వెళ్ళు. కోడలు పిల్ల వీసా రాగానే వచ్చేస్తుంది" అన్నాడు కోట శ్రీనివాసరావు.

"అవున్రా! మీ నాన్న ఎన్నో కోట్లు విలువ చేసే మాట చెప్పాడు. మీ నాన్నా నేనూ అన్నీ దగ్గరే వుండి చూసుకుంటాం. నువ్వు మాత్రం నచ్చిన పిల్ల మెళ్ళో తాళి కట్టు చాలు" అన్నాడు రామలింగయ్య ముక్కు మీద కళ్ళజోడుని పైకి తోసుకుంటూ.

రాజు నవ్వాడు "నాన్నా. మనం ఆ టీవీ వీసీఆర్ సెట్టు రెండేళ్ళ క్రితం కొనుక్కున్నాం కదూ"

"మధ్యలో మాట మారుస్తావేమిట్రా బడుద్ధాయ్. నీకింకో సెట్టు కావాలంటే మీ మామగారితో చెప్పి కొనిపిద్దాంలే. దానికేం భాగ్యం"

"అదికాదు నేననేది. మనం అవి కొనుక్కునేటప్పుడు ఎంతమందిని కనుక్కున్నాం. ఏ బ్రాండ్ మంచిదో, టీవీలో రంగులు ఎలా వుంటాయో, రిమోట్ కంట్రోల్ ఎలా పని చేస్తుందో.."

కథ నిలయం
4657
శ్రీకాకుళం



"అవును మరి.. ఇరవై మూడై వేలు పెట్టి కొనుక్కుంటున్నప్పుడు మరి అవన్నీ కనుక్కోవద్దూ. అందుకే మూడు నెలల పైన పట్టింది"

"జీవితంలో కొన్నాళ్ళో, కొన్నేళ్ళో, వుండే వాటికే అంత ఆలోచించి కొంటు న్నామే, అలాటిది జీవితాంతం సగ భాగం కాబోతున్న అమ్మాయిని ఒకసారి అలా చూసి ఇలా పెళ్ళి చేసుకోవటమేనా అని..."

"మేమంతా చేసుకోలేదూ! సుఖంగా లేమూ! నువ్వొ అంతే.." అన్నాడు రామలింగయ్య.

"నా సంగతి కాదు. లక్షల్లో డబ్బులు ఇచ్చి నన్ను కొనుక్కుంటున్నది ఆ అమ్మాయి కదా. ఆ అమ్మాయి సంగతి"

శ్రీనివాసరావు నవ్వాడు "అది కొనుక్కోవటమెలా ఎలా అవుతుందిరా పిచ్చి సన్నాసీ... ఆడవాళ్ళకి అలాటివేమీ వుండవు. నీలాటి మొగుడు దొరుకుతుంటే ఎంత అదృష్టం చేసుకోవాలీ..."

"ఆడవాళ్ళకే సెలక్షన్‌కి ఎక్కువ టైమ్ పడుతుంది. అమ్మ మామూలు చీర కొనుక్కోవాలన్నా, పది రోజులు షాపుల చుట్టూ తిరుగుతుంది అది నచ్చలేదూ ఇది నచ్చలేదూ అంటూ. అలాటిది మరి ఆ అమ్మాయికి నేను..."

రామలింగయ్య పెద్దగా నవ్వాడు "నీలో చమత్కారం బాగా వుందిరా అల్లుడూ. ఈ పవిత్ర భారతదేశంలో మగాడిగా పుట్టటమే ఒక వరం. చిన్నప్పటినించీ మగ వెధవల్ని ఆడపిల్లల కన్నా మిన్నగా పెంచేది, ఏపుగా పెరిగితే ధర ఎక్కువ పలుకుతుం దని" అన్నాడు.

"అయినా పాలిటిక్స్ చదివిన చవటకి, ఈ లెక్కలే మర్ధమవుతాయి. మేము చెప్పినట్టు చేయి. అటు పుణ్యమూ, ఇటు పురుషార్ధమూ కలిసివస్తాయి. ఇప్పటికి అర డజను పెళ్ళిళ్ళు నాచేతి మీదుగా జరిగాయి. అందరూ సుఖంగా వున్నారు"

రాజు ఆలోచించటం మొదలుపెట్టి, వాళ్ళందరి ముందూ ఇంకా చించటం ఎందుకులే అని తన గదిలోకి వెళ్ళిపోయాడు.

"ఏమిటో ఈ కాలం పిల్లలు అర్ధం కారు" అనుకున్నది నిర్మలమ్మ.

* * *

ఆరోజే స్వయంవరం. జిన్నాటవర్ ఇంటర్నేషనల్ బాంక్వెట్ హాల్లో, పట్టు చీరెల రెపరెపలతో రంగురంగుల దుస్తులతో రకరకాల ఆహార పదార్ధాలతో, ఇంగ్లీషూ తెలుగూ కలిసిన మాటలతో, చాల సందడిగా వుంది.

రాజు కాలుగాలిన పిల్లిలా అటూ ఇటూ తిరుగుతూ, చకచకా వయసులో

వున్న ఆడపిల్లల్ని చూస్తున్నాడు. నిర్మలమ్మ ప్రతి పెళ్ళి కావలసిన ఆడపిల్లతోను ఐదు నిముషాలు వాళ్ళ గురించి అడుగుతున్నది. శ్రీనివాసరావు మాత్రం కాబోయే వియ్యం కులతో "బిజినెస్" వ్యవహారాలు మాట్లాడుతున్నాడు.

రాజుకి అప్పుడే దూరంగా ఎవరితోనో మాట్లాడుతూ, లాంగ్‌షాట్‌లో కనప డింది ఆ అమ్మాయి.

ఆ అమ్మాయి పేరు అంజలి. అంజలి హిందీ సినిమా హీరోయిన్ అంజలా ఝవేరీలా వుంది. చూట్టానికి బాగానేవుంది కానీ కొంచెం మాటలే తడబడుతూ, హిందీ నటికి తెలుగు మాటలు డబ్బింగ్ చేసినట్టుగా వస్తున్నాయి. కాకపోతే అంజలి గొంతు ఆ నాటి రోజారమణి గొంతులా శ్రావ్యంగా వుంది.

"నేను ఇందాకటినించీ నీ డైలాగులు వింటున్నాను అమ్మా" అన్నది రోజా రమణి. రోజారమణి డైలాగు అయిపోయినా, అంజలి పెదిమలు మాత్రంఇంకా కదులు తూనే వున్నాయి. తనని లో వాల్యూమ్‌లో తిట్టుకుంటున్నదేమోనని కొంచెం గాభరా పడ్డాడు దూరంనించి చూస్తున్న రామలింగయ్య.

"అయితే ఏమిటే? పెళ్ళిళ్ళ మీదా, కట్నాల మీదా, ఒక ఉపన్యాసం ఇస్తావా ఎప్పుడూ వుండేదేగా ఆ భాగోతం" అన్నది పక్కనే వున్న అంజలి తల్లి సూర్యకాంతం, సినిమా సూర్యకాంతంలా ఎడమ చేయి తిప్పుతూ.

"నువ్వూ ఆ రోజుల్లో అష్టకష్టాలూ పడి కట్నం మిచ్చుకున్న ఆడదానివే కదా. నేను ఎన్ని ఉపన్యాసాలిచ్చినా నీకీ విషయం అర్థం కాదేం?" అన్నది అంజలి.

"మనం అంత లేని వాళ్ళమేం కాదిప్పుడు"

"డబ్బు గురించి కాదు నేను అనేది. ఈ దోపిడీ దురాచారం గురించి. అతని కన్నా నేను ఎక్కువే చదివాను. నేనే డబ్బులెందుకివ్వాలి? అతనే ఎందుకు తీసుకోవాలి"

"ష్! గప్ చిప్! ఇంటికి వెళ్ళేదాకా ఇంక ఆ టాపిక్ మాట్లాడకు" అని సురేకా రం ఓ ఆర్డరు వేసి అక్కడినించీ సరసరా వెళ్ళిపోయింది.

ఆ డైలాగులు అయిపోయి, ఆ సీను కట్ అయిన తర్వాత, ఫేడ్ ఇన్ అయా డు రాజు.

అంజలిని చూసి "హలో" అన్నాడు.

అసలే పెనం మీద పెసరట్టులా వేడిగా వుందేమో హాటుగా "హాయ్" అన్న ది రోజారమణి. అంజలి పెదిమలు, తెలుగు సీను అర్థం కాకనో నటనలో చూపిస్తున్న కోపం వల్లనో అస్సలు కదల్లేదు.

పరిచయాలూ, పలకరింతలూ అయాక అన్నది అంజలి "ఆరు నెలల క్రితం

అమెరికా వెళ్ళింది నా స్నేహితురాలు సునీత. సుబ్బారావ్ కూడా మీలాగే ఆరువారాల్లో ఆరోకిల్ విద్యాలయంలో చదివాడు. అతనికీ మీలాగానే అమెరికాలో బెంచీ మీద ఉద్యోగమొచ్చింది. హడావిడిగా పెళ్ళి చేసుకుని అతను అమెరికా వెళ్ళిపోయాడు. అమెరికా సంబంధం కనుక పది లక్షల పైన కట్నం ఇచ్చి ఘనంగా పెళ్ళి చేశాడు సునీతా వాళ్ళ నాన్న తరువాత నెలరోజుల్లో అమెరికా వెళ్ళిపోయింది సునీత కూడా"

రాజుకి ఆ మాటలు విని ఒక్కసారిగా ఖొరపోయింది. మనసులో ఈ అమ్మాయి, సమయం కాని సమయంలో, ఈ టాపిక్ తెచ్చిందేమిటా మగడా అనుకుని కొంచెం భయపడ్డాడు.

అంజలి తన చేతిలోని కోక్ బాటిల్ రాజుకి అందించి "ఈ కోక్ తాగండి. అమెరికా వాళ్ళెవరో మిమ్మల్నితల్చుకుంటున్నట్టున్నారు." అంది మర్యాదగానే నవ్వుతూ.

అతను కోక్ రెండు గుటకలు వేశాక, మళ్ళీ అన్నది అంజలి.

"సునీత నాతో నెలకోసారయినా ఫోన్‌లో మాట్లాడుతూ వుంటుంది. ఉత్తరాలు రాస్తుంటుంది. అది చెప్పింది వింటుంటే ఒళ్ళు కంపరమెత్తి పోతుంది"

రాజుకి ఏమంటే ఎలా బెడిసి కొడుతుందో అర్థంకాక, నవ్వబోతే నవ్వురాక, ఒట్టినే తల వూపాడు.

"అతనికి అక్కడకి వెళ్ళాక మూడు నెలల దాకా ఉద్యోగం రాలేదుట. ఇండియానించీ ఇజ్రేయిల్‌నించీ కంప్యూటర్ సైన్స్‌లో పెద్ద డిగ్రీలున్న వాళ్ళకిఉద్యోగాలు పిలిచి ఇస్తున్నారుట కానీ, ఈ ఆరువారాల ఆరోకిల్ విద్వాంసులకి మాత్రం కష్టంట. ఏదో చిన్న ఎపార్టుమెంట్‌లో కాలక్షేపం చేస్తూ, ఇండియానించి డబ్బు తెప్పించుకుంటూ అక్కడే ఏదో ఇండియన్ రెస్టారెంటులో అతను సర్వర్ ఉద్యోగం చేస్తూ, చాలా బీదా సాదాగా గడిచిందిట, వాళ్ళ నూతన దాంపత్య జీవితం. సునీత కూడా ఏదో డ్రైక్లీనింగ్ షాపులో బట్టలు ఉతికే ఉద్యోగంలో చేరిందిట. తర్వాత ఏదో కంపెనీలో అతనికి చిన్న ఉద్యోగం వచ్చిదిట కానీ, ఆ కాంపిటీషన్‌లో తట్టుకోవటం కష్టమని చెప్పింది. అందుకని అతనిప్పుడు వేరే కోర్సులు తీసుకుని రాత్రిళ్ళు కాలేజీలో చదువుతున్నాడుట"

"అవును. మంచి పని చేస్తున్నాడు. అలా అక్కడ కష్టపడి పైకి వచ్చిన వాళ్ళు నాకు తెలుసు. దటీజ్ గ్రేట్" అన్నాడు రాజు ఈసారి భయపడకుండా.

"నా పాయింటు అదికాదు. అతని గురించి ఆ విషయంలో నేను చుళకనగా మాట్లాడటం లేదు. అతను సునీతను ఏమీ కట్నం లేకుండా మనస్ఫూర్తిగా పెళ్ళి చేసుకుని వుంటే అతన్ని నేనూ అభినందించి వుండేదాన్నే. కానీ అతని ఖరీదు పది లక్షలు. అతన్ని పది లక్షలు పెట్టి కొనుక్కున్నది సునీత. ఆ పది లక్షల పెట్టుబడికి దానికి లభి

స్తున్న సుఖం అది. దటీజ్ ది రిటన్ ఆన్ టెన్ లాక్స్ ఆఫ్ హర్ ఇన్వెస్ట్‌మెంట్. ఈ విష యంలో మీరే మంటారు" సూటిగా అడిగింది అతని కళ్ళల్లోకి చూస్తూ.

"పెళ్ళంటే నూరేళ్ళ పంట. అలా వ్యాపారపరంగా మాట్లాడకూడదు" అన్నా డు రాజు, తప్పు కళ్ళుపోతాయి అన్నట్టుగా.

నవ్వింది అంజలి. "అవును. మీరు చెప్పింది అక్షరాలా నిజమే. మరి పెళ్ళికి ముందు వ్యాపారపరంగా పెళ్ళికొడుకు తల్లిదండ్రులు ఆ కట్నాల బేరా లెందుకు చేస్తా రో..... అసహ్యంగా" అన్నది.

రాజుకి తల కొట్టేసినట్టయింది. ఏమనాలో తెలీక అలానే నుంచున్నాడు.

కొంచెం అవతలగా నుంచున్న పట్టుచీర ఆవిడ పక్కనే వున్న సిల్కుచీర ఆవిడ తో అంటున్నది.

"శాంతమ్మగారు పదిహేను వేలు పోసి కొన్న రిఫ్రిజిరేటర్ సరిగ్గా పనిచేయటం లేదుట. నిన్ననే వాళ్ళు అది తిరిగి ఇచ్చేసి ఇంకో ఫ్రిడ్జ్ తీసుకున్నారుట" అన్నది.

"అవును మరి. అంత డబ్బు పోసి కొనుక్కున్నది సుఖంగా అనుభవించటాని కి కాదూ. అది పనిచేయకపోతే మరి ఇంకోటి" అన్నది సిల్కు చీర ఆవిడ, పట్టు చీర ఆవిడతో.